క్లుప్తంగా

బీఎల్ఓల పాత్ర కీలకం



బీఎల్ఓలతో మాట్లాడుతున్న కలెక్టర్

వేములపల్లి : తప్పులు లేని పారదర్శక ఓటరు జాబితా తయారీలో బీఎల్ఓల పాత్ర కీలకమని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీఎల్ఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అర్హులు మాత్రమే ఓటరుగా ఉండేలా చూడాలని అన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని బీఎల్ఓలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ హేమలత, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

పంచాయతీ భవనాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

మాడుగులపల్లి : మండల కేంద్రంలో రూ.30లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ గురువార పరిశీలించారు. ఈనెల 12న నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లు ప్రారంభిస్తారని, పెండింగ్ పనులు ఏమైనా వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మండల కేంద్రంలో నిర్మించనున్న ఆయా ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన స్థలాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో తిరుమలస్వామి, పంచాయతీ కార్యదర్శి ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీని తనిఖీ చేసిన డీఈఓ

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని కొల్‌ముంతలపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, కళాశాలను జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి గురువారం తనిఖీ చేశారు. విద్యార్థులకు సంబంధించిన మధ్యాహ్న భోజనాన్ని హాస్టల్ వసతిని స్టాక్ రూమ్‌ను, వంట గదిని పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి వసతుల గురించి తెలుసుకున్నారు. ఇటీవల ప్రారంభించిన ఈ నూతన భవనం ఎలా ఉంది అనే విషయాన్ని అక్కడ ఉన్న పరిస్థితులను విద్యార్థినులతో పాటు పని చేసే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంఈఓ నాగేశ్వర్‌రావునాయక్ ఉన్నారు.

ఎల్ఓసీ అందజేత

పెద్దవూర: మండలంలోని పోతునూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఏనేమీదిగూడెం గ్రామానికి చెందిన పందుల నాగయ్య కుమార్తె వైష్ణవి అనారోగ్యంతో బాధపడుతుంది. ఆమె ఆపరేషన్‌కు అవసరమై హైదరాబాద్ నిమ్స్‌లో చేరింది. నాగయ్య తన కూతురుకు ఆపరేషన్ చేయించే స్తోమత లేకపోవడంతో విషయాన్ని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్సీ ఆపరేషన్ కోసం రూ.2లక్షల ఎల్ఓసీని మంజూరు చేయించారు. గురువారం ఎమ్మెల్సీ క్యాంపు మంజూరు చేయించారు. గురువారం మిర్యాలగూడెంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందజేశారు. ఈ కార్యక్రమంలో పులిచర్ల మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

జీతాలు చెల్లించాలని వినతి

దిండి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు తమకు జీతాలు చెల్లించాలని కోరుతూ గురువారం ఎంపీడీఓ వెంకన్నకు వినిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 4 నెలల నుంచి జీతాలు రాక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఆ సంఘం రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్వహించే సమావేశానికి గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీతారాంరెడ్డి, ఆంజనేయులు, శ్రీను, కస్నా, రెబెకా, లక్ష్మీ, సరిత తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి

గురుపౌర్ణమి వేడుకలను సాగర్, దేవరకొండ, మిర్యాలగూడ నియోజకవర్గాల్లోని అన్ని సాయిబాబా ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హాలియా ఆలయంలో ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మిర్యాలగూడ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పలు ఆలయాల్లో సాయినాథుడి విగ్రహాన్ని ఊరేగించారు.

– సాక్షి నెట్‌వర్క్



చింతపల్లి : సాయినాథుడి విగ్రహాన్ని ఊరేగింపునకు తీసుకెళ్తున్న భక్తులు



హాలియా : సాయిమందిరంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్



నాగార్జునసాగర్ : గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు



మిర్యాలగూడ : షిర్డీ సాయి మందిరంలో పూజలు చేస్తున్న నల్లమోతు భాస్కర్‌రావు



మిర్యాలగూడ అర్బన్: హనుమాన్ పేటలో..



మిర్యాలగూడ టౌన్: సాయిదత్తాశ్రమంలో..

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతాయని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండ మండలం తాటికోల్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. పేదవాడి సొంతింటి కలను నెరవేర్చాలన్న ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరి ధనలక్ష్మీ బాలనారిగౌడ్, నల్లగాసు జాన్‌యాదవ్, మారుపాకుల సురేష్‌గౌడ్, శ్రీధర్‌రెడ్డి, పున్న వెంకటేష్, అశోక్‌గౌడ్, కిన్నెర హరికృష్ణ, కొర్ర రాంసింగ్, వెంకటయ్య, రుక్మారెడ్డి, తదితరులున్నారు.

భగవంతరావు మృతి బాధాకరం

డిండి : మండల పరిధిలోని రుద్రాయగుడెం గ్రామానికి చెందిన దొంతినేని భగవంతరావు మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. గురువారం రుద్రాయగుడెంలో నిర్వహించిన భగవంతరావు దశదిన కర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భగవంతరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షుడు గడ్డమీది సాయికుమార్, యాదగిరావు, హన్మంత్‌రెడ్డి, లోక్యానాయక్, కొండలు తదితరులున్నారు.



కొండమల్లేపల్లి : ఆయిల్‌పామ్ మొక్క నాటుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

రైతులు వాణిజ్య పంటలను సాగుచేయాలి

కొండమల్లేపల్లి : మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు వాణిజ్య పంటల సాగుచేయాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి ఏర్పాటు చేసిన మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ డ్రైవ్‌లో ఎమ్మెల్యే పాల్గొని ఆయిల్ పామ్ మొక్క నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తుందన్నారు. తక్కువపెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, ఎంఏ.సిరాజ్‌ఖాన్, ఉట్కూరి వేమన్‌రెడ్డి, మారం రవీందర్‌రెడ్డి, కోట్ల జగదీష్, బూడిద మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు.

భూగర్భ జలాలను కాపాడుకోవాలి



ఇంకుడు గుంత నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ శ్రీనివాసరావు

త్రిపురారం : భూగర్భ జలాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జెడ్పీ సీఈఓ శ్రీనివాస రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈఓ శ్రీనివాస రావు మాట్లాడుతూ.. వర్షాలు ప్రారంభమైనందున సీజన్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని వీధులు, కాలువలు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీల్లో మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలు అందుబాటులో ఉండాలన్నారు. పనులపై నిర్లక్ష్యంగా ఉండే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఓ ఇంటిలో ఇంకుడు గుంత నిర్మాణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం ఎంపీడీఓ విజయ కుమారి, ఎపీఓ శ్యామల, సూపరింటెండెంట్ దయాకర్ రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీఓ కొడిరెక్క రాజేంద్ర కుమార్, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, జూనియర్ అసిస్టెంట్ మహేష్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

మిర్యాలగూడ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేలా కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ యువనేత ధనావత్ సిద్దు నాయక్ అన్నారు. గురువారం దామరచర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో గ్రామాలు అభివృద్ధి చెందలేదని, ప్రజలకు పథకాలు అందక ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో రవితేజనాయక్, వేను, మోహన్‌నాయక్, కోటయ్య, కోటిరెడ్డి, శివనాయక్, నాగునాయక్, బాలునాయక్, రాంపత్తనాయక్, లక్ష్మణ్‌నాయక్, వంశీ, నెహ్రూనాయక్, వీరబాబు, రవి పాల్గొన్నారు.

ఆరోపణలు అవాస్తవం

- రివర్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : వైద్యం అందక రోగి మృతిచెందాడని తమ ఆస్పత్రిపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని రివర్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ఆస్పత్రి ప్రతిష్టను దెబ్బతీయాలని చేస్తున్నా ప్రయత్నాలను ఖండిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రిలో మృతి చెందిన రోగి తమ ఆస్పత్రిలో కేవలం ఆరు గంటలు మాత్రమే ఉన్నాడని, హైరిస్క్‌లో వచ్చిన రోగిని చికిత్స చేసి మాములు స్థితిలోకి తీసుకొచ్చిన తరువాత తమకు ఎలాంటి డబ్బులు కట్టకుండా ఆస్పత్రి నుంచి వెళ్లిపోయారని తెలిపారు. అనంతరం పట్టణంలోని మరో ఆస్పత్రిలో చేరారని వైద్యులు అక్కడ ఆరోగ్య శ్రీ లో ఎంజియోగ్రాం చేసి ఆపరేషన్ చేసేందుకు సిద్ధం చేస్తున్న క్రమంలో రెండు రోజుల తరువాత మృతిచెందాడని తెలిపారు. రోగి మృతిపై విచారణకు వచ్చిన ఆరోగ్యశ్రీ బృందం అన్ని విషయాలు తెలుసుకున్నారని కానీ కొంత మంది బయటకు తప్పుడు ప్రచారం చేసి తమను అప్రతిష్ట పాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.

ఎన్ఎస్పీ గ్రౌండ్‌ను క్రీడలకే పరిమితం చేయాలి

మిర్యాలగూడ : పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపు రాజీవ్ స్టేడియం గ్రౌండ్‌ను క్రీడలకే పరిమితం చేయాలని జిల్లా క్రీడాభివృద్ధి శాఖ అధికారి అక్బర్‌అలీకి గురువారం స్థానిక క్రీడాకారులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం వల్ల క్రీడాకారులు ఆటు ఆడుకునేందుకు అవకాశం ఉండదన్నారు. ట్రాక్ ఏర్పాటు వల్ల గ్రౌండ్ కుచించుకుపోతుందన్నారు. వాకింగ్ ట్రాక్ ఏర్పాటుచేయొద్దని విన్నవించారు. ఈ కార్యక్రమంలో శ్రీను, రవి, సైదులు, వెంకన్న, ఆతీఫ్, హాజీ పాల్గొన్నారు.

లో ఓల్టేజీ సమస్యకు పరిష్కారం

చందంపేట : మండలంలోని చిత్రియాలతో పాటు పలు గ్రామాల్లో నెలకొన్న లో ఓల్టేజీ సమస్య తీరనుంది. గురువారం చిత్రియాల సమీపంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన టౌన్ ఫీడర్‌ను గ్రామ మాజీ సర్పంచ్ కాకనూరి రంగయ్య ప్రారంభించి మాట్లాడారు. గతంలో ఆయా గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ లో ఓల్టేజీని పరిష్కరించాలని ఎమ్మెల్యే బాలునాయక్‌ను కోరగా ఈ మేరకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవడంతో టౌన్ ఫీడ్ ఏర్పాటైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం



మాట్లాడుతున్న ఏఎస్పీ మౌనిక

గుర్రంపోడు : గ్రామస్తులే చందాలు వేసుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని దేవరకొండ ఏఎస్పీ మౌనిక అన్నారు. మండలంలోని వెంకటాపురం, తేనెపల్లి గ్రామాల్లో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. భద్రత విషయంలో ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలు, నేరాలు అదుపులో ఉంటాయని తెలిపారు. అధిక వడ్డీల పేరుతో, చిట్టీల పేరుతో మోసం చేసే వారిపై జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. సైబర్ నేరాలు, స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఎలా వ్యవహరించాలో, నియమ నిబంధలన గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి సీఐ నవీన్‌కుమార్, స్థానిక ఎస్ఐ మధు తదితరులు పాల్గొన్నారు.

డ్రైయినేజీ వ్యవస్థను మెరుగుపరుస్తాం



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని డ్రైయినేజీ వ్యవస్థను త్వరలో మెరుగుపరుస్తామని మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ అన్నారు. గురువారం వంద రోజుల ప్రణాళికలో భాగంగా పట్టణంలోని 20వ వార్డు రెడ్డికాలనీలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. అనంతరం వివిధ సమస్యలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఉన్నందున ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తాను కొత్తగా వచ్చినందున త్వరలోనే వార్డుల్లో ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహించే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఆయన వెంట స్థానిక మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ అధికారిని శ్వేతారెడ్డి, శంకర్, హనుమాన్ ప్రసాద్, వార్డు ఆఫీసర్ సురేష్, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లుతో పాటు జవాన్లు, శేఖర్ జవాన్లు ఉన్నారు.

యాదవుల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి

నిడమనూరు : యాదవుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి అన్నారు. మండలంలోని సూరేపల్లి గ్రామానికి చెందిన జానపాటి సైదయ్యయాదవ్ అఖిల భారత యాదవ మహాసభ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా జానారెడ్డి, జయవీర్‌రెడ్డిలను యాదవ సంఘం నాయకులు గురువారం కలిశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌యాదవ్, హాలియా మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, నాయకులు లక్ష్మయ్య, ఈదయ్య, కోటేష్, సైదులు, గణేష్, కోటేష్, రామ సైదులు, వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

దళితరత్న అవార్డు గ్రహీతకు సన్మానం

పెద్దవూర: దళిత రత్న అవార్డు గ్రహీత, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పులిమాల కృష్ణారావును గురువారం మాజీ మంత్రి జానారెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణారావును శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందించి జానారెడ్డి మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా తమ జాతి అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తున్న కృష్ణారావును దళిత రత్న అవార్డుకు అన్ని విధాలా అర్హుడన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా ఏఎంసీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింహారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆదాసు నాగమణివిక్రం, విద్యాసాగర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



యాదవ సంఘం నాయకులను సన్మానిస్తున్న మాజీమంత్రి జానారెడ్డి

సర్వేకు సహకరించాలి

చందంపేట : మండలంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి గాను సోమవారం నిర్వహించే సర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్ శ్రీధర్‌బాబు కోరారు. మండలంలోని బొల్లారం గ్రామంలో రైతులతో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఈనెల 14న నిర్వహించే భూ సర్వేలో భాగంగా మంలంలోని బొల్లారం పట్టి, అచ్చంపేట పట్టి పరిధిలో సర్వే నిర్వహించనున్నారు. రైతులు అందుబాటులో ఉండి సహకరించాలని కోరారు.

విద్యార్థులకు స్వీట్లు పంపిణీ

నాగార్జునసాగర్: గురుపౌర్ణమి సందర్భంగా నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని పైలాన్ బస్టాండ్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనంతో పాటు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలను సందర్శించి పెద్దవూర ఎంఈఓ మాట్లాడారు. బ్రైట్ బాయ్స్ స్కీమ్ కింద హిల్‌కాలనీలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 97మంది అలాట్ అయినట్లు తెలిపారు.

మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి



హాలియా : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

హాలియా : పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కోరే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం అధ్వర్యంలో గురువారం అనుముల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, మెస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు బుడిగపాక వర్షిత్, నాగరాజు, కార్తీక్, గోపి, మధు ప్రియ, మహాలక్ష్మి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో టాయ్‌లెట్స్ కట్టించాలి

మిర్యాలగూడ : దామరచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో టాయ్‌లెట్స్ కట్టించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదానాయక్, మండల కార్యదర్శి వీరన్ననాయక్‌లు గురువారం ఎంఈఓ బాలాజీనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో తాగునీటి సౌకర్యం కల్పించాలని, మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, శివ, మధు, సూర్య, విద్యార్థులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

చింతపల్లి : మండల కేంద్రంలోని టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గేరే నరసింహ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి, చిలువేరు నారాయణ, ముసుగు ఆనంద్ బాబు, జిల్లా నాయకులు గనిమల్ల శ్రీరాములు, గోన దేవ కుమార్,మండల సీనియర్ నాయకులు స్వామి, మోహన్, శ్రీరాములు పాల్గొన్నారు.

చందంపేట : టీఎస్ యూటీఎఫ్ చందంపేట మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, శ్రీనయ్య, వేణుమాధవర్, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



చందంపేట : సభ్యత్వం అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

ముగిసిన బీఎల్ఓల శిక్షణ

- ఓటరు నమోదుపై మండలాల వారీగా బీఎల్ఓలకు అవగాహన
- వందశాతం ఓటరు నమోదుకు కసరత్తు

దేవరకొండ : కొత్త ఓటరు నమోదుపై దేవరకొండ నియోజకవర్గంలో బీఎల్ఓలకు చేపట్టిన శిక్షణ కార్యక్రమం ఇప్పటికే ముగిసింది. గడిచిన వారం రోజులుగా దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల పరిధిలో బీఎల్ఓలకు ఇప్పటికే జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు వారికి శిక్షణ ఇచ్చారు.18ఏళ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయడంతో పాటు మార్పులు, చేర్పులకు సైతం అవకాశం కల్పిస్తున్నట్లు సంబంధిత రెవెన్యూ అధికారులు తెలిపారు. కాగా కొత్త ఓటర్ల నమోదుకు కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అవకాశం కల్పించింది.గతంలో మాదిరి కాకుండా ప్రతి సంవత్సరం నాలుగు సార్లు కొత్తగా ఓటు హక్కు పొందేందుకు ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పించింది.దాంతో పాటు దరఖాస్తు చేసుకున్న 15రోజుల్లో గుర్తింపు కార్డు రానుంది. ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుండగా.. మండల, గ్రామస్థాయిలో విచారణ చేపడుతున్నారు. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించి వందశాతం ఓటరు నమోదు లక్ష్యంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు ముందుకెళ్తున్నారు.



దేవరకొండ శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీ (ఫైల్)

నియోజకవర్గంలో ఇలా..:

దేవరకొండ నియోజకవర్గంలో 2లక్షల65వేల 977 మంది ఓటర్లు ఉండగా వీరిలో 1లక్షా33వేల 347 మంది పురుషులు,1లక్షా32వేల 611మంది మహిళా ఓటర్లు ఉన్నారు . మరో 19మంది ఇతరులు ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ లెవల్ అధికారులకు ఓటరు నమోదుపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొత్త ఓటరు నమోదు కోసం ఫారం-6, అభ్యంతరాలు, తొలగింపునకు ఫారం -7, దిద్దుబాట్లు, సవరణలు, చిరునామా మార్పునకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దేవరకొండ నియోజకవర్గంలో మొత్తం 33మంది బీఎల్ఓ సూపర్‌వైజర్లు ఉండగా 326 మంది బీఎల్ఓలు శిక్షణ పొందుతున్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి



కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కల్పించిన అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలి.2025 ఏప్రిల్ 1వ తేదీ నాటికి 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి. ప్రతి ఏటా నాలుగు సార్లు అర్హులు ఓటరుగా నమోదు అయ్యేందుకు కల్పించిన అవకాశం కల్పిస్తుంది. ఓటరు నమోదుపై క్షేత్రస్థాయిలో బీఎల్ఓలకు మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ ఇప్పించాం.

– రమణారెడ్డి ,ఆర్డీఓ, దేవరకొండ

ఉపాధ్యాయుల ప్రమోషన్లకు కృషి



వేముపల్లి : మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులకు సభ్యత్వం అందజేస్తున్న నారాయణ్‌రెడ్డి

పెద్దవూర : త్వరలోనే ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించేందుకు పీఆర్‌టీయూ కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి అన్నారు. పీఆర్‌టీయూ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గురువారం మండలంలోని పులిచర్ల జెడ్పీహెచ్ఎస్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం విడుదలకు, నగదు రహిత ఆరోగ్య కార్డులు అందేచేందుకు సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇరుమాది పాపిరెడ్డి, దుర్గాప్రసాద్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వడ్లపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్రాంనాయక్, నామిరెడ్డి వెంకట్‌రెడ్డి, దండ వీరారెడ్డి, లక్ష్మీప్రభ, శ్రీకళా రామ్మూర్తి, రహీంపాషా, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం టీఎస్ పీఆర్‌టీయూతోనే సాధ్యమని సంఘం పత్రిక ఉపసంపాదకులు కాలం నారాయణ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యులు చాడ శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, తీగల శంకరయ్య, కృష్ణయ్య, కందిమళ్ల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.